



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## గంగమ్మ ఒడిలోకి గణనాథుడు

**(నందిగామఆగస్టు 31 ప్రభాతవార్త)** నందిగామ మండల కేంద్రంలో ఆదివారం మూడవవార్డులో ప్రజలఅందుకున్న గణనాథుని చిన్నారుల, ఆటపాటల మధ్య ఘనంగా వీడ్కోలు పలికారు. శోభాయాత్ర అనంతరం నందిగామ అంబాపురం చెరువులో నిమ్మజనం చేశారు. ఈ వేడుకలో కావలి జంగయ్య ,ఎదిరే శ్రీహరి గౌడ్ ,బొర్ర ప్రవీణ్ రెడ్డి ,బొర్ర రమేష్ గౌడ్ ,పాశం వెంకటేష్ గౌడ్ ,మల్లేష్ యాదవ్, అగ్గి సాయి కుమార్ గౌడ్ ,రాజశేఖర్ యాదవ్, శ్రీను యాదవ్, పృథ్వీ రాజ్ ,బంట్రుపు చందు గౌడ్ ,ఎదిరే వరుణ్ చంద్ర గౌడ్ ,ఎదిరే శ్రీచరన్ గౌడ్ ,కావలి రాకేష్ ,కావలి శశికళ్యాణ్ ,కావలి అక్షి త్ ,కావలిఅరుషు,ఎదిరే సహస్ర ,ప్రేమక్షరా, మనశ్విని,భవ్యశ్రీ,చిన్నారులు పాల్గొన్నారు



## వినాయక మండపం వద్ద రక్తదాన శిబిరం

**మేడ్చల్, ఆగస్టు 31. ప్రభాతవార్త ః** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మేడ్చల్ పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీలో లక్కీ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 24వ సారి ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవా దృకృదంతో మెగా రక్తదాన శిభిరాన్ని మండల నిర్వహకులు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించగా 100 కు పైగా దాతలు పాల్గొని రక్త దానం చేశారు. కాగా రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికి కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతల ుతెలిపారు. లక్కీఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు రామస్వామి, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## త్రిబుల్ ఆర్ గ్రామాలు ఖరారు..!-

### జిల్లాలో ఆరు మండలాల నుండి త్రిబుల్ ఆర్



-26 గ్రామ పంచాయతీల నుండి రోడ్డు కొనసాగింపు

**రంగారెడ్డి అర్బన్ ఆగస్టు 31 ప్రభాత వార్త** : రీజినల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ ని కరాటే చేస్తూ హెచ్ఎండిఏ ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చింది.ఇందులో డిజిటల్ మ్యాప్‌తో సహా ఔటర్ రింగ్ రోడ్ అవతల రంగారెడ్డి జిల్లాలోని ఆరు మండలాలు 26 గ్రామ రెవిన్యూ సర్వేనెంబం"నుండి వెళ్తున్న వివరాలను ప్రకటించింది దీనిపైప్రజల నుండి అభ్యంతరాలు సూచనలు స్వీకరించనున్నట్టు తెలిసింది. -మాడ్గుల మండలంలోని ఐదు గ్రామాలలో కొనసాగుతున్నట్లు ఆ గ్రామాలు వాటి సర్వే నెంబర్ ని నోటిఫికేషన్ లో తెలిపారు. మండలంలోని అన్నెబోయినపల్లి బ్రాహ్మణపల్లి, ఇర్విన్ మాడుగుల కలకొండ గ్రామాల నుండి వివిధ సర్వే నెంబర్ తో కూడిన నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆమనగల్ మండలంలోని నాలుగు గ్రామాలలో ఆమనగల్ చెన్నంపల్లి పోలేపల్లి సింగంపల్లి గ్రామాలలో త్రిబుల్ ఆర్ కొనసాగుతుంది.తలకొండపల్లి మండలంలోని చంద్రధన గర్వి పల్లి, జూలపల్లి ఖానాపూర్ మెతకపల్లి రాంపూర్ వెంకటాపూర్ గ్రామాలలో కొనసాగుతున్నట్లు నోటిఫికేషన్ లో తెలిపారు.-కొందుర్గు మండలంలోని అగ్గిర్యాల చెరుకుపల్లి, కొందుర్ ఈస్ట్, కొందుర్గు వెస్ట్, తంగళ్ళపల్లి, వనంపల్లి గ్రామాలలో వివిధ సర్వే నెంబర్ తో కూడిన నోటిఫికేషన్ విడుదల చేసింది.-కేశంపేట మండలంలోని నిడదపల్లి, తొమ్మిది కుల గ్రామాలలో వెళ్తున్నట్టుగా నోటిఫికేషన్ లో తెలిపారు. ఈగ్రామాలలో ప్రజలనుండి అభ్యంతరాలు సూచనలు స్వీకరిస్తామని తెలిపారు వ్యక్తులుగానిసంస్థలుగానితమఅభ్యంతరాలనిఈనెల 15 లోపు రాతపూర్వకంగా హెచ్ఎండిఏ కమిషనర్ పేరుతో అందజేయాలని సూచించింది ఆ తర్వాత తుది నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ప్రాథమిక నోటిఫికేషన్ లో డిజిటల్ మ్యాప్ ఇతర వివరాలు తమ హెచ్ఎండిఏ వెబ్సైట్లో అప్లోడ్ చేసింది. ఆదివారం ఉదయం నుండే హెచ్ఎండి అప్లోడ్ చేసిన త్రిబుల్ ఆర్ అలాట్మెంట్ నోటిఫికేషన్ సోషల్ మీడియా ద్వారా షెరింగ్ అవుతుంది. దీంతో తమ ప్రాంతం రియల్ ఎస్టేట్లో పుంజుకుంటుందని ఎవరు అంచనాలు వాళ్ళు వేసుకుంటున్నారు.

## అక్రమ వసూళ్లకు పాల్పడిన ముగ్గురికి రిమాండ్

**శామీర్‌పేట, ఆగస్టు 31, ప్రభాతవార్త**

మట్టినిటిప్పర్‌లో తరలిస్తున్న వ్యాపారిని అడ్డగించి బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడిన ముగ్గురు విలేకరులపై శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం సిద్దిపేట జిల్లా ములుగు మండలానికి చెందిన శివకుమార్ అనే వ్యక్తి మట్టి వ్యాపారం చేస్తూ టిప్పర్ వాహనంలో మట్టిని సరఫరా చేస్తుంటారని పోలీసులు తెలిపారు. టిప్పర్‌లో మట్టిని తరలిస్తున్నట్లు సమాచారం తెలుసుకుని టిప్పర్‌ను అడ్డుకుని డ్రైవర్‌ను, ఆ వ్యాపారిని బెదిరింపులకు గురిచేసి డబ్బులు డిమాండ్‌చేసిఅక్రమంగావసూల్ చేశారని ముగ్గురు విలేకరులపై బాధితుడు శివకుమార్ ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. బెదిరించి అడ్డగించి అక్రమంగా డబ్బులు వసూల్ చేశారని వ్యాపారిశివకుమార్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు. ఆ ముగ్గురు బెదిరింపులు, వేధింపులు భరించలేక జూన్ 15న ఆ వ్యాపారిపురుగుల మందుతాగి ఆత్మహత్యా యత్నంకు పాల్పడ్డారని అన్నారు. ఆ తరువాత హాస్పిటల్‌లో చికిత్స పొంది ఆరోగ్యం మెరుగు అయిన తరువాత శివకుమార్ మళ్లీ మట్టి వ్యాపారం చేస్తూ టిప్పర్‌లో మట్టిని తరలిస్తున్నట్లు ఈ నెల 29న వారు తెలుసుకుని నారాయణపూర్ వద్ద మట్టిని తరలిస్తున్న టిప్పర్‌ను మళ్లీ ఆ ముగ్గురు విలేకరులు అడ్డగించి డ్రైవర్‌ను కొట్టి ఆ వ్యాపారిని డబ్బులు డిమాండ్ చేసినట్లు దీనిని నిరాకరించటం,వారు డ్రైవర్‌ను కొట్టటం,టిప్పర్ తాళాలు లాక్కొన్నట్లు దీంతో వారిపై ఆ వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయంపై పోలీసులు విచారణ జరిపి శనివారం ఇద్దరు విలేకరులను, ఆదివారం మరొకరిని అరెస్ట్ చేసి వారిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



**మేడ్చల్, ఆగస్టు 31. ప్రభాతవార్త ః** గుండ్లపోచంపల్లిలో మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కావేరి శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల బీహార్‌లో రాహుల్ గాంధీ నిర్వహించిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని, ఆయన తల్లి గారి గురించి అసభ్యకర నినాదాలు వినిపించబడ్డాయని తెలిపారు. ఇది వ్యక్తిగత అవమానం మాత్రమే కాకుండా, మన భారతీయ సంస్కృతిలో తల్లిని గౌరవించే విలువలకు అవమానకరమని అయన అన్నారు. ఈ సంఘట కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, అమరం సరస్వతి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఉషిగారి శ్రీనివాస్ ముదిరాజ్, మున్సిపల్ బీజేపీ ప్రధానకార్యదర్శి చింతలపూడి రామారావు, ఉపాధ్యక్షులు వసంత్ రెడ్డి, మలిగే శ్రీకాంత్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బట్టికడి నవనీత, యువమోర్చ అధ్యక్షులు విక్రమ్, సుంకు నవీన్, అరుణ్, వినోద్, శాంతన్ రెడ్డి గణేష్, ప్రదీప్, అనుదీప్, వినయ్, పాల్గొన్నారు.

# స్వయం సమృద్ధితో మనమే ముందుకు సాగాలి



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్



ఏకలవ్య ఫౌండేషన్‌లో సందీపని గురుకులనీ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

### -కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 31, ప్రభాతవార్త ః** దేశం అభివృద్ధి చెందాలంటే దేశ వ్యవస్థ ఇతరులపై ఆధారపడకుండా దేశంలోనే సమృద్ధి అయ్యేలా స్వరాజ్యం ఏర్పాటు చేసుకోవాలని అప్పుడే మన పరిపాలనలో మనం అభివృద్ధి చెందగలుగుతామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జినగుర్తి గ్రామంలోని ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సందీపని గురుకులనీ నూతన భవన ప్రారంభానికి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,దేశంలో ఎటువంటి మార్పుకైనా గ్రామీణ ప్రాంతాల నుంచి ఉద్యమం ఉండాలన్నారు. మన దేశం స్వరజ్య దేశంగా ఎదగాలని, ప్రపంచ దేశాలకే ఆదర్శంగా నిలవాలంటే అందుకు ఏకలవ్య గురుకులాల ద్వారానే సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు. రాబోయే 100 సంవత్సరాల దేశ స్వరాజ్యంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయ ఉత్సవాలు నిర్వహించాలని మంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ పారిశ్రామికంగా, సాంకేతికంగా అభివృద్ధి చెందడం అభినందనీయమని మంత్రి కొనియాడారు. పాఠశాలల్లో యోగా ను అమలు చేయాలని, దీనివల్ల శారీరక, మానసిక ఆరోగ్యంతో జీవించవచ్చని మంత్రి తెలిపారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మనసుపెట్టి పనిచేస్తే ఏదైనా సాధ్యం అవుతుందన్నారు. సమాజ మార్పులో భాగంగా ఎన్నో సంస్కరణలు వస్తున్నాయని, వాటికి అ నుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని కలెక్టర్ తెలిపారు.సమాజ మార్పులో భాగంగా మారుమూల ప్రాంతాల్లో గురుకులాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. తాండూర్ శాసనసభ్యులు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, విద్య ను వ్యాపార సంస్థలుగా కాకుండా జ్ఞానాన్ని పెంపొందించే దిశగా ఉండాలని. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలల ు పూర్వవైభవానికి తీసుకు వస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ను అధిగమించేందు కుగా ను ఉద్యోగ భరోసా నిమిత్తం ఏటీసీల ు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కులాలకతీతంగా విద్య ను అభ్యసించాలన్న సదుద్దేశంతో 200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు పెద్ద మొత్తంలో ఆసుపత్రుల ు నిర్మించేందుకు అధిక నిధుల ు కేటాయించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ముందుగా సందీపని గురుకుల ఆవరణలో మంత్రి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి, రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ చైర్మన్(జమ్మూ అండ్ కాశ్మీర్) సతీష్ చంద్ర, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు భాగయ్య, చైర్మన్ పి.వెంకటేశ్వరరావు, సందీపని గురుకులం చైర్మన్ మల్లారెడ్డి, ఎస్బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ రాధాకృష్ణన్, వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన ప్రొఫెసర్స్, డాక్టర్లు లు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు, నాయకులు

# కొనసాగుతున్న వినాయకుల నిమజ్జనాలు



**శామీర్‌పేట, ఆగస్టు 31, ప్రభాతవార్త:**

శామీర్‌పేట పెద్ద చెరువులో వినాయకుల నిమజ్జన కార్యక్రమం కొనసాగుతుంది. ఆదివారం ఐదవరోజున శామీర్‌పేట పెద్ద చెరువుకు వినాయకుల నిమజ్జనం కోసం ఊరేగింపుగా వినాయకులను తీసుకవచ్చి పూజలు చేసి నిమజ్జనం చేశారు. అయితే వినాయక చవితి పండుగ తరువాత మూడవ రోజు నుంచే రోజువారీగ శామీర్‌పేట పెద్ద చెరువుకు చిన్న,చిన్న వినాయకులు నిమజ్జనానికి తీసుకవచ్చి పూజలు చేయటం ఆరంభమైంది. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు శామీర్‌పేట పెద్ద చెరువుకు వివిధ గ్రామాల నుంచి పలు ప్రాంతా నుంచి వినాయకులను ఊరేగింపుగా తీసుకవచ్చి పూజలు చేసి నిమజ్జనం చేస్తున్నారు. ఈ పెద్ద చెరువు వద్ద ఈ సారి భారీ ఎత్తున ఏర్పాట్లను అధికార యంత్రాంగం చేపట్టింది. వినాయకులను నిమజ్జనం చేయటానికి క్రేన్‌లను ఏర్పాటు చేసి వినాయకులను నిమజ్జనం చేస్తున్నారు. ఈ పెద్ద చెరువు ప్రాంగణంలో నీటిలోకి వెళ్లకుండ ప్రజలకు, భక్తులకు, నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండ బారికేడ్స్ చెరువులో ఏర్పాటు చేశారు. చెరువు ప్రాంగణంలో రాత్రి సమయంలో ఇబ్బందులు ఏర్పడకుండ ఉండటానికి పెద్ద ఎత్తున విద్యుత్ లైట్లను కూడ ఏర్పాటు చేసి రోడ్లను నిర్మించటం జరిగింది. హైదరాబాద్-కరీంనగర్ శామీర్‌పేట రాజీవ్‌రహదారి ఈ చెరువు పక్క నుంచే ఉండటంతో వాహనాల రాకపోకలు నిర్వహిస్తున్న వారు వినాయకనిమజ్జనాలు చూసి వెళ్తుండటంతో భక్తులతో, విహారయాత్రికులతో చెరువు వద్ద సందడిగా మారింది. శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్స్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో చెరువు వద్ద భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇటీవలనే రెండు సార్లు జిల్లా కలెక్టర్ మనుచౌదరి, డిసిపి కోటిరెడ్డిలు సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను పకడ్బంధీగ చేయాలని సంబంధిత అధికారులనుఆదేశించిన సంగతి తెలిసిందే. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల గ్రామాల నుంచి అదే విధంగా తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల నుంచి, అదే విధంగా నగర శివారులోని అల్వాల్, బొల్లారం ప్రాంతాల నుంచి కూడ వినాయకులను తీసుకరావటం ఆరంభమైంది. దీంతో శామీర్‌పేట పెద్ద చెరువుకు భక్తులు, నిర్వాహకులు, ప్రజలు చేరుకుని పూజలు చేసి వినాయకులను నిమజ్జనం చేస్తున్నారు. శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద వినాయకుల నిమజ్జన కార్యక్రమాలు కొనసాగుతుండటంతో భక్తులతో కిటకిటలాడుతోంది. ఏడు, తొమ్మిది, పదకొండవ రోజులలో వినాయకులను నిమజ్జనం చేయనున్నారు. అయితే నగరంలో జరిగే వినాయకుల నిమజ్జనం రోజు పెద్ద ఎత్తున భారీ వినాయకులు కూడ నిమజ్జనం కోసం ఊరేగింపులతో విచ్చేసి పూజలు చేసి వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారు. ముందస్తుగా ఈ సారి గతంలో రెండు, మూడు మాత్రమే క్రేన్‌లు ఉండేవి ఈ సారి వినాయకులు ఎక్కువ సంఖ్యలో రానున్నట్లు సమాచారం అందటంతో చెరువు ప్రాంగణంలో నాలుగు క్రేన్‌లను ఏర్పాటు చేసి సిబ్బంది ద్వారా వినాయకులను క్రేన్‌ల సహాయంతో వినాయకులను చెరువు నీటిలో నిమజ్జనం చేయనున్నారు. నగరంలో జరిగే వినాయకుల నిమజ్జనం కార్యక్రమాల పూర్తి వరకు ఈ శామీర్‌పేట పెద్ద చెరువు వద్ద భారీ ఏర్పాట్లు



శామీర్‌పేట పెద్ద చెరువులో వినాయకులను నిమజ్జనం చేస్తున్న దృశ్యం

# దండుమైలారంలో దారుణ హత్య

**రంగారెడ్డి అర్బన్, ఆగష్టు 31, ప్రభాతవార్త:-** దండుమైలారంలో దారుణ హత్య చోటు చేసుకుంది. 11 గుంటల భూమి ఒక వ్యక్తి ప్రాణం తీసింది. మరో మహిళ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంది. పలువురికిగొడ్డలిగాయాలతో ఆసుపత్రులు పాలయ్యారు. దాంతో దండుమైలారంలో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఇరు వర్గాల ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్నారు. దాంతో గ్రామంలో ఉధృతపరిస్థితులునెలకొన్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. మరోవైపు హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, వారికి ప్రోత్సహించిన వారిపై సైతం హత్య కేసు నమోదు చేయాలని గ్రామస్తులు మూకుమ్మడిగా డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు కథనం మేరకువివరాలు ఈ విధంగా ఉన్నాయి. దండుమైలారం గ్రామానికి చెందిన గుడేటి జంగయ్య అనే వ్యక్తికి సర్వేనెంబర్ 156, 158, 159లో 18 ఎకరాల 12 భూమి కలదు. ఈయనకు గుడేటి నరసింహ, గుడేటి మల్లయ్య, గుడేటి యాదయ్య, గుడేటి జంగయ్య అనే నలుగురు కొడుకులున్నారు. ఒక్కో భాగానికి నాలుగు ఎకరాల 23 గుంటల భూమి రావాల్సి ఉంది. గుడేటి మల్లయ్య, గుడేటి జంగయ్య అనే కొడుకులకు 11 గంటల భూమి తక్కువగా వచ్చింది. గుడేటి నరసింహ, గుడేటి యాదయ్య అనే ఇద్దరు కొడుకులకు అదనంగా 11గుంటలభూమిఉంది. ఈవిషయమైగ తరెండు,

### వ్యక్తి ప్రాణం తీసిన 11 గుంటల భూమి
### గొడ్డలితో నరికి చంపిన దాయాదులు
### -దండుమైలారంలో కొనసాగుతున్న పోలీస్ పికెటింగ్

మూడు సంవత్సరాలుగా దాయాదుల గొడవ కొన సాగుతోంది. ఇటీవల ఇరువురు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేసుకున్నారు.కాగా గుడేటి మల్లయ్య, గుడేటి జంగయ్య కుమారులు ఈభూమి విషయమై నరసింహ, యాదయ్య వారసులను అడుగుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోఇరువురుపోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్న తరుణంలో మా భూమి పైకి ఎవరు వెళ్లకుండా 145 సెక్షన్ అమల్లో ఉంది.కాగా ఆదివారంగుడేటి నరసింహ, గుడి యాదయ్య వారసులుసదరు వివాదాస్పదమైన భూమిలోకి వెళ్ళి నాట్లువేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న గుడేటి మల్లయ్య,గుడేటిజంగయ్య వారసులు బాలరాజు, ధనరాజు, వెంకటరాజు, పావని, మంజుల అడ్డుకునేందుకు అక్కడకు వెళ్లారు. దాంతో ఒక్కసారిగా గుడేటి నరసింహ, గుడేటి యాదయ్య వారసులైన గులేటి బాలరాజు, శ్రీశైలం, యాదయ్య, లింగస్వామి, ప్రసాద్, పద్మ,అర్చన, దేవకమ్మ, పారిజాతలు కలిసి ఒక్కసారిగా గుడేటి బాలరాజుపై గొడ్డలతో నరికారు. విచక్షణ రహితంగా నరికి చంపారు. బాలరాజుపై జరుగుతున్న దాడిని అడ్డుకోబోయిన బాలరాజు తమ్మిని భార్య మంజులను సైతం వదల లేదు. ఆమెపై కూడా గొడ్డలితో దాడులు చేశారు.ఈ దాడిలో గుడేటి బాల రాజు అక్కడికక్కడే తీవ్రగాయాలతో పడిపోయాడు. అడ్డుపోయిన వెంకటరాజు, పావనిపై సైతం గొడ్డలి, ఇతర మారణాయుధాలతో దాడులకు పూనుకున్నారు. దాంతో వారు తీవ్ర గాయాలయల పాలయ్యారు. రక్తపు మడుగుల్లో పడిపోయిన బాలరాజును ఇబ్రహీంపట్నం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికేమృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. గాయాల పాలైన వారు సైతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా మంజుల పరిస్థితి మిషమంగా ఉండడంతో ఇబ్రహీంపట్నం ప్రైవేటు ఆసుపత్రినుంచి నగరంలోని మరో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మంజుల పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఇబ్రహీం పట్నం పోలీస్ స్టేషన్లో పైన పేర్కొన్న నరసింహ, మల్లయ్య వారసులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుని సోదరులు ఫిర్యాదుచేశారు.కేసుదర్యాప్తులో ఉన్నట్లు ఇబ్రహీం పట్నం ఏసీపీ కేపీవీ రాజు తెలిపారు. ఇదిలాఉంటే మల్లయ్య, జంగయ్య వారసులు సైతం తమపై దాడులు చేసినట్లు ఈ దాడిలో శ్రీశైలం, బాలరాజు, లింగస్వామి, యాదయ్య, పారిజాతలకుసైతంతీవ్ర గాలై నట్లు తెలుస్తోంది. వారు కూడా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు.

**-ఈసీ శేఖర్ గౌడ్ పై కేసు నమోదు చేయాలి..**

దాయాదుల దాడిలో మృతి చెందిన మల్లయ్య కుమారుడు బాలరాజు హత్యలో కీలక పాత్రధారిగా ఆరోపిస్తూ కాంగ్రెస్ నాయకుడు ఈసీశేఖర్‌గౌడ్‌ను అరెస్టుచేయాలనిమృతిని బంధువులు డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నంరఖ్షుత్వాసుపత్రిముందు బాలరాజు మృత దేహాన్ని తరలించకుండా వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ భూ వివాదం తెగకుండా నిందితుని పక్షాన ఈసీశేఖర్‌గౌడ్‌వ్యవహరించిహత్యకు ఉరికొల్పాడని ఆరోపించారు. ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.వెంటనేఇబ్రహీంపట్నంఏసీపీ కేపీవి రాజుజోక్యం చేసుకొని ఆందోళనకారులతో చర్చించారు.ఏసీపీ జోక్యంతోఆందోళనకారులువెనక్కితగ్గారు. మృత దేహాన్ని ఉస్మానియాకుపోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

**- పోలీస్ పికెటింగ్..**

గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు సారాధ్యంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఇటు ఈదాడిలోతీవ్రంగా గాయాలపాలై చికిత్స పొందుతున్న ఆసుపత్రుల వద్ద సైతం పోలీస్ టికెట్ కొనసాగుతోంది. మరోవైపుమంజులఆరోగ్యపరిస్థితిసైతం ఆందోళనకరంగా ఉన్నట్లుపుకారుసికార్లు చేస్తున్నడంతో మరింత పోలీసుబందోబస్తును పెంచారు. ఎప్పటికప్పుడు ఇరు వర్గాలకు సంబంధించిన నాయకులతో చర్చలు జరుపుతూ శాంతియుత వాతావరణ కల్పించేందుకు ఏసీపీ ప్రయత్నాలు చేస్తున్నారు.

# ఒకరోజు ముందే నిమజ్జనం

## చంద్రగ్రహణం కారణంగా 7వ తేదీకి బదులు 6న శోభాయాత్ర



హైదరాబాద్, ఆగస్టు 31 ప్రభాతవార్త: నగరంలో అత్యంత వైభవంగా జరిగే ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం

పై ఉత్సవ కమిటీ కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది చంద్రగ్రహణం కారణంగా నిమజ్జనాన్ని ఒక రోజు ముందుగానే నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబర్ 7వ తేదీన నిమజ్జనం జర గాల్సి ఉండగా, అదేరోజు చంద్రగ్రహణం ఉండటం తో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సెప్టెంబర్ 7న గ్రహణం ఉన్నందున, ఒక రోజు ముందుగా అంటే సెప్టెంబర్ 6వ తేదీ, శనివారమే మహాగణపతి శోభాయాత్రను నిర్వ హించి, నిమజ్జనం పూర్తి చేయనున్నట్లు నిర్వాహ కులు వెల్లడించారు. ఈ మార్పును భక్తులు గమనించాలని వారు సూచించారు.

**ఖైరతాబాద్ గణేషుని దర్శనానికి పోటెత్తిన భక్తులు..**

ఖైరతాబాద్ బడా గణేషుని దర్శించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. వారాంతం కావడంతో 'విశ్వశాంతి మహాశక్తిగణపతి' దర్శించుకునేందుకు నగర నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ఆదివారం ఖైరతాబాద్ పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. పరిసర ప్రాంతాలు కోలాహలంగా మారాయి. భక్తుల సౌకర్యార్థం మూడు క్యూలైన్లను ఏర్పాటు చేశారు. బడా గణేషుని దర్శించు కునేందుకు నగరంతో పాటు తెలుగు రాష్ట్రాలలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి పరి స్థితిని నిరంతరం పర్యవేక్షి స్తున్నారు.

భక్తుల రద్దీ ప్రభావం ప్రజా రవాణా వ్యవస్థపై, ముఖ్యంగా మెట్రో సేవలపై స్పష్టంగా కనిపి స్తోంది. ఖైరతాబాద్ మెట్రో స్టేషన్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. టికెట్ కౌంటర్ల వద్ద భారీ క్యూలు ఏర్పడగా, ఆన్లైన్ టికెటింగ్ వ్యవస్థలోనూ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ప్రయాణికులు కొంత అసౌకర్యానికి గురయ్యారు. ఆర్టీసీ బస్సు ల్లోనూ ప్రయాణికుల రద్దీ గణనీయంగా పెరిగింది.

# తండ్రి ఎన్టిఆర్ బాటలోనే తనయుడు

### టిడిపి సికింద్రాబాద్ పార్లమెంటు అధ్యక్షులు పి.సాయిబాబా

**ధర్నాచౌక్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు అడుగు జాతుల్లో నడుస్తూ ఆయన దాతృత్వాన్ని పునికి పుచ్చుకొన్న అగ్రశ్రేణి కథానాయకుడు బాలకృష్ణ మరో సారి తన ఉదారత చాటుకుని తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారని ఆ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంటు అధ్యక్షులు పి.సాయిబాబా అన్నారు. వరద ధాటికి సర్వం కోల్పోయిన రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లాతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన వరద బాధితుల సహాయార్థం 50 లక్షల విరాళాన్ని తెలంగాణ సీఎం సహాయనిధికి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ తెలంగాణలో గత కొద్ది రోజులుగా కురిస్తున్న భారీ వర్షాల వల్ల అనేక ప్రాంతాలు జలమయమయి దెబ్బతిన్నాయి. ముఖ్యంగా కామారెడ్డి జిల్లాలో వరదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలా వరకు పల్లెలు జలమయమయ్యాయి, ఎంతో మంది తమ ఇళ్లు కోల్పోయారు. మరి కొందరు ఆహారం, తాగునీటి కోసం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ కష్టకాలంలో బాధితులకు అండగా నిలిచేందుకు సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ముందుకు వచ్చారు. కకావికలమైన కామారెడ్డికి అండగా నిలిచారు. వరద ధాటికి సర్వం కోల్పోయిన బాధితుల సహాయార్థం 50 లక్షల విరాళాన్ని తెలంగాణ సీఎం సహాయనిధికి ప్రకటించారు. కేవలం విరాళం ఇచ్చి వెనక్కు తగ్గను, ఇంకా మున్ముందు వారిని పూర్తిస్థాయిలో ఆదుకునేందుకు ముందుంటానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నల్లెల్ల కిషోర్, బాలరాజుగౌడ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ 'మోసాలు ఫుల్.. రికవరీ నిల్'

*** ఆర్థిక నేరగాళ్ల ఉచ్చులో అమాయకులు * కేటుగాళ్లకు వరంగా మారిన మధ్యతరగతి ప్రజల సొంతింటి కల**




**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** గ్రేటర్‌పరిధిలో ప్రతినిత్యం ఏదో ఒక ప్రాంతంలో రియల్ ఎస్టేట్ సంస్థలు చేస్తున్న మోసాలు బయటపడుతున్నా వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు. రియల్ మోసాలపై వందల సంఖ్యలో కేసులు నమోదవుతున్నా.. రూ.వేల కోట్ల కుంభకోణాలు జరుగుతున్నా ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. కేసు నమోదైన సమయంలో మాత్రమే హడావిడి ప్రదర్శించే యంత్రాంగం రికవరీలో మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నారని ఎద్దేవా చేస్తున్నారు. అయితే కొద్దికాలంగా స్థిరాస్తి వ్యాపారం ప్రతికూల పరిస్థితుల్లో ఉండటంతో గ్రేటర్ పరిధిలో రియల్ ఎస్టేట్ మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. సాహితీ ఇన్‌ఫ్రా మొదలు భారతీ బిల్డర్స్, ఆర్ గ్రూప్, ఫార్చ్యున్ 99, విఖ్యాత్, భువన్‌తేజ, సువర్ణభూమి వరకూ బోలెడన్ని సంస్థలు కస్టమర్లను నట్టేటా ముంచాయి. ప్రతి సంవత్సరం రూ. సుమారు 3 వేలకోట్ల రియల్ మోసాలు జరుగుతున్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

**రంగు రంగుల బ్రోచర్లతో మాయజాలం...**

మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను బిల్డర్లు ఆసరాగా చేసుకుంటున్నారు. ఇంకేముంది సెలబ్రిటీలతో పెద్దఎత్తున ప్రకటనలు చేస్తూ కస్టమర్లను ఆకర్షిస్తున్నారు. అందమైన రంగురంగుల బ్రోచర్లతో సామాజిక మాధ్యమాలలో తెగ ప్రచారం చేస్తున్నారు. ప్రీలాంచ్ ఆఫర్, బై బ్యాక్ స్కీమ్‌లతో ఆకాశంలో మేడలు కడుతున్నారు. కమీషన్, ఫారిన్ ట్రిప్‌లను అందిస్తూ ఏజెంట్ల ద్వారా కస్టమర్ల నుంచి రూ. కోట్లు వసూలు చేసి రాత్రికి రాత్రే బిచాణా ఎత్తేస్తున్నారు. ప్రత్యేక కాల్ సెంటర్లు ఏర్పాటు చేసుకొని కస్టమర్లకు ఫోన్లు చేస్తూ ఆఫర్లను ప్రకటిస్తూ బుట్టలో వేసుకుంటున్నారు. ఆ భారీ ప్రచారాన్ని నమ్మి మధ్యతరగతి ప్రజలు పెట్టుబడి పెడుతున్నారు.

**ఫ్రీ గిఫ్ట్ ఇస్తామంటూ గాలం...**

షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్స్, హోటల్స్ తదితర జనాలు గుమిగూడే ప్రాంతాలలో రియల్ ఎస్టేట్ సంస్థల ప్రతినిధులు 'మా కంపెనీ యానివర్సరీ' సందర్భంగా లక్కీ డ్రాలో గెలుపొందిన విజేతలకు ఫ్రీ గిఫ్ట్ ఇస్తామంటూ ఫోన్ నంబర్ తదితర వివరాలు సేకరిస్తారు. మారునాడు కంపెనీ ప్రతినిధులు ఫోన్‌చేసి మీరు మా లక్కీ డ్రాలో సెలెక్ట్ అయ్యారు పలానా లోకేషన్‌కు వచ్చి గిఫ్ట్ తీసుకెళ్లాలంటూ చెబుతారు. ఫ్రీ గిఫ్ట్ వచ్చిందంటూ ఆశపడి తీసుకోవడానికి వెళ్తే.. అక్కడ ముందుగానే ఏర్పాటు చేసిన మార్కెటింగ్ సిబ్బంది తమ సంస్థ గురించి వివరిస్తూ, యానివర్సరీ సందర్భంగా విజేతలుగా గెలుపొందిన కపుల్స్‌కు అతి తక్కువ ధరకే ప్లాట్లను విక్రయిస్తున్నామని మాయమాటలు చెప్పి ప్రజలను పెట్టుబడులు పెట్టేలా ఆకర్షిస్తారు.

**ప్రీలాంచ్, బై బ్యాక్‌లు చట్ట విరుద్ధం...**

ప్రీలాంచ్ ఆఫర్, బై బ్యాక్ వంటి ఏ స్కీమ్‌లైనా సరే రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) నిబంధనలకు విరుద్ధం. రెరాలో నమోదు చేయకుండా ప్రకటలను, విక్రయాలు చేయకూడదు. నిబంధనలను అతిక్రమించే బిల్డర్లు, ఏజెంట్లు, నిర్మాణ సంస్థలకు జరిమానా తప్పదు. తొలిసారి తప్పిదానికి ప్రాజెక్ట్ వ్యయంలో 10 శాతం జరిమానా, అదే తప్పు పునరావృతమైతే మాత్రం ఏకంగా మూడేళ్ల జైలు శిక్ష ఉంటుందని రెరా అధికారి తెలిపారు.

**ఇటీవల జరిగిన మోసాలు...**

1. ఏవీ ఇన్‌ఫ్రాకాన్ అనే రియల్ ఎస్టేట్ కంపెనీ భారీ మోసానికి పాల్పడింది. బై బ్యాక్ స్కీంపేరుతో తమ సంస్థలో పెట్టుబడులు పెడితే డబుల్ అమౌంట్ ఇస్తామని, అమౌంట్ ఇవ్వకపోతే ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయిస్తామని హామీ ఇచ్చింది. ఇంకేముంది వస్తే రెట్టింపు లాభం, లేకపోతే ల్యాండ్ ఎలాగో మిగులుతుంది కదా అని ఆశపడ్డ జనం ఎగబడి మరీ పెట్టుబడులు పెట్టారు. సుమారు 500 మంది బాధితులను మోసగించి రూ. 200 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టించి అనంతరం బోర్డు తిప్పేసింది.

2. మాజీ ఐఏఎస్ అధికారి ఆర్పీసింగ్ 'ఐ టవర్' పేరుతో ఖాజాగూడలోని సర్వే నంబర్ 19 ప్రాంతంలో 10 ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణం చేపట్టారు. దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయి. అయితే నిర్మాణం చేపట్టిన 10 ఎకరాల్లో 3 ఎకరాల 24 గుంటలను ఆర్పీసింగ్ గతంలోనే తన కుమార్తె చేతన కౌర్ పేరిట గిఫ్ట్ డీడ్ చేశారు. ఆమె మృతి అనంతరం ఆమె భర్తకు తెలియకుండానే భూమిని డెవలప్‌మెంట్‌కు అప్పగించారని బాధితులు చెప్పారు. దీంతో ఐ టవర్ బిల్డింగ్ వివాదంలో చిక్కుకుంది. భూమి యజమాని.. బిల్డర్ మధ్యలో వచ్చిన విభేదాలకు ప్లాట్ల కొనుగోలుదారులు బలయ్యారు. అయితే ఈ విషయం కాస్తా కోర్టుకు చేరడంతో కొనుగోలు చేసిన సుమారు 672 మంది బాధితులు కోర్టు కేసులతో, బ్యాంకు రుణాలు రాక లబోదిబోమంటున్నారు.

# లంబోదరా..లడ్డూ మాయమాయెరా.!



**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త**

గణపతి మండపాల నిర్వాహకులకు మరో పెద్ద సమస్య వచ్చి పడింది. వినాయక మండపాల్లో దొంగలు పడుతున్నారు.. అలా అని హుండీలోని డబ్బో.. వినాయకుడి మెడలోఉన్న నోట్ల దండో.. విలువైన వస్తువులో మాయం కావడం లేదు. వినాయకుడి చేతిలో ఉండాల్సిన లడ్డూ రాత్రికి రాత్రే మాయం అవుతోంది. పవిత్రంగా భావించే గణేష్ లడ్డూను కూడా చోరీ చేస్తున్నారు కొందరు ఆకతాయిలు. మండపాల్లోనే నిర్వాహకులు అర్ధ రాత్రి వరకు కాపలాగా ఉంటున్నా.. దొరికిన చిన్న గ్యాప్లోనే కొట్టేస్తున్నారు కొందరు ఆకతాయిలు. వినాయకుడి లడ్డు దొంగిలించి తింటే..అదృష్టం వరిస్తుందంటూ ప్రచారం చేసుకుని మరీ చోరీలకు పాల్పడుతున్నారు. కొందరు లక్షల రూపాయలు వెచ్చించైనా సరే వేలంలో లడ్డూను దక్కించుకోవాలని చూస్తుంటే.. కొందరు మాత్రం అప్పనంగా దొంగిలించి సొంతం చేసుకోవాలని చూస్తున్నారు. వినాయక చవితి జరిగి ఐదు రోజులు కూడా గడవకముందే..నగరంలో పలు చోట్ల మండపాల్లో లడ్డూలు చోరీ అయ్యాయి. నిజాంపేటలో రెండు చోట్ల, కీసర పరిధిలో ఓ మండపంలో, వనస్థలి పురం విజయపురి కాలనీలోని ఓ మండపంలో లడ్డూలు చోరీ అయ్యాయి. మండపాల నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు లడ్డు చోరీ చేస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. వినాయకుడి చేతిలో ఉన్న లడ్డూను దోచుకెళ్లి తింటే అదృష్టం వరిస్తుందని ఓ తప్పుడు ప్రచారం కూడా ఉంది. కేవలం ఇందుకోసమే లడ్డూలు దొంగిలించే వాళ్లు కొందరైతే.. మండపాల మధ్య ఉన్న పోటీ, వైరంలో భాగంగా తెలిసిన వ్యక్తులే కావాలని లడ్డూ చోరీ చేస్తున్నారు. దీంతో మండపాల నిర్వాహకులు తలలు పట్టుకుంటున్నారు. అర్ధరాత్రి, తెల్లవారు జాము వరకు మండపంలోనే కాపలా ఉంటున్నా, మండపం చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా.. అదును చూసుకుని లడ్డూ దొంగిలిస్తున్నారని వాపోతున్నారు మండపాల నిర్వాహకులు.

10 రోజుల పాటు విశిష్ట పూజలు అందుకునే వినాయక లడ్డూకి కూడా ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. వేలంలో లడ్డూను సొంతం చేసుకోవాలని.. ఇందుకు లక్షలు ఖర్చు అయినా పర్వాలేదని కొందరు భావిస్తుంటారు. వినాయకుడి లడ్డూ సొంతమైతే అష్టశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. మండపాల నిర్వాహకులు కూడా లడ్డూ వేలం ద్వారా వచ్చే డబ్బులపైనే ఆదారపడి మండపాలు పెడుతుంటారు. వేలంలో వచ్చిన డబ్బులతోనే మండపం నిర్వహణ ఖర్చులన్నీ చూసుకుంటుంటారు. ఉన్నఫలంగా లడ్డూ మాయం అవుతుంటే మండపాల నిర్వాహకులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొన్ని మండపాల వద్ద ఇప్పటికే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, మరికొన్ని మండపాల్లో నిర్వాహకులు షిఫ్ట్‌ల వారీగా కాపలా ఉంటున్నారు. నిద్రవస్తున్నా చంపుకుని మరీ కాపలాఉంటున్నారు. పోలీసులు సైతం మధ్య రాత్రుల్లో మండపాల వైపు రౌండింగ్ వేస్తున్నారు. అయినా కొందరు ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. నిజానికి వినాయక మండపాల్లో లడ్డూ చోరీలు కొత్తేం కాదు. గతేడాది కూడా ఇలాంటి చోరీలే జరిగాయి. ఈ ఏడాది కేవలం 3,4,5 రోజుల వ్యవధిలోనే మళ్లీ లడ్డూ చోరీలు షురూ అయ్యాయి. గతంలో జరిగిన చోరీలపై ఫిర్యాదు చేసినా పోలీసులు పెద్దగా పట్టించుకోకపోవడంతో లడ్డు దొంగతనం జరిగితే కూడా కేసులు పెట్టాలా అని లైట్ తీసుకోవడం వల్లే ఆకతాయిలు మరింత రెచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.



శారాదమల్లేష్‌కు ప్రజల కథ నా ఆత్మకథ పుస్తకాన్ని అందజేస్తున్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

### శారదా మల్లేష్‌కు ప్రజల కథ నా ఆత్మకథ పుస్తకాన్ని

## అందజేసిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**తార్నాక, ఆగస్టు 31 ప్రభాతవార్త :** మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తన జీవిత ప్రయాణాన్ని, కష్టసుఖాలను అన్ని విడమర్చి చెబుతూ రాసిన "ప్రజల కథ నా ఆత్మకథ "మహా గ్రంధాన్ని బీజేపీ నాయకులు శరద మల్లేష్ దంపతులుకు అందజేశారు. ఈ సందర్భంగా శరద మల్లేష్ మాట్లాడుతూ ఈ పుస్తకంలో లో చాలా విషయాలను పొందుపరచడం జరిగింది. ఎంతోమంది జీవితాలకు సంబంధించి తన జీవితంలో ఎన్నో స్ఫూర్తి పొందిన,విషయాలను, పేరణ కలిగించే విషయాలు ఉన్నాయన్నారు. మాతోపాటు చాలామంది కూడా ఈ విషయాన్ని తెలియడం కోసం ఇంకా కొన్ని పుస్తకాలను ఇతరులకు పంపిణీ చేస్తామని చెప్పారు.

## ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని పరీక్షిస్తున్నాయి

### -రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్

**చిక్కడపల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని పరీక్షి స్తున్నాయని, ప్రధాన మంత్రిగా నరేంద్రమోదీ ముందుజాగ్రత్తగా నష్టనివారణ చర్యలు తీసుకుంటున్నారని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం అడిక్‌మెట్ బిజెపి డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ ఆద్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేడియో కార్యక్రమం మన్ కి బాత్ 125వ ఎపిసోడ్‌లో ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించిన అనంతరం డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడారు. కార్యక్రమంలో బిజెపి మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆయన వివిధ అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ మహంకాళిజిల్లా అధ్యక్షుడు జి.భరత్‌గౌడ్, ఆర్.శేష సాయి, కొన్ని వారాలుగా దేశంలో వరదలు, కొండచరియలు విరిగపడడం వల్ల జరిగిన భారీ విధ్వంసం, ప్రాణనష్టంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లు, పొలాలు నాశనం కావడం, కుటుంబాలు తుడిచిపెట్టుకుపోవడం, వంతెనలు, రోడ్లు కొట్టుకుపోవడం వంటి సంఘటనలు ప్రతి భారతీయుడిని బాధపెట్టాయని అన్నారు. ఇటీవల వారాల్లో చాలా రాష్ట్రాల్లో ఇళ్లు ధ్వంసమయ్యాయని, పంటలు నష్టపోయాయని, వంతెనలు, రహదారులు కొట్టుకుపోయాయని గుర్తుచేశారు. తమ సన్నిహితులను కోల్పోయిన కుటుంబాల బాధ దేశమంతటికీ సర్వసాధారణమని పేర్కొన్నారన్నారు.



మన్‌కీబాత్‌ను వీక్షిస్తున్న లక్ష్మణ్

# యుద్ధ సంక్షోభంలో సంఘీభావం ముఖ్యం

### మానవ హక్కుల నేత హరగోపాల్

**సైఫాబాద్, ఆగస్టు 31 ప్రభాతవార్త:** మానవ యుద్ధ సంక్షోభ కాలంలో సానుభూతి కంటే సంఘీభావం ఎంతో ముఖ్యమని, మానవ హనం జరగని హక్కులు కాలరాయబడని సమాజాన్ని కాంక్షించాలని, అందకు మనమంత సంఘటితంగా పోరాడాలని మానవ హక్కుల వేదిక నాయకుడు ప్రొఫెసర్ జి.హరగోపాల్ పిలుపునిచ్చారు. దొంతం చరణ్ రచించిన 'సాక్ష్యం' అనే కవితా సంపుటిని ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఒక సున్నితమైన వ్యక్తి బలమైన కవిత్వాన్ని రాశారని, పాలస్తీనా భూభాగంలో ఇజ్రాయెల్ చేస్తున్న మారణకాండకు బలవుతున్న పిసి పిల్లల, తల్లుల ఘోషను తన గుండెకు హత్తుకున్నారని ఆయన చెప్పారు. నాడు ఒయుకు పాలస్తీనా అధినేత వస్తే గొప్ప సత్కారం చేయడం జరిగిందని, నేడు పాలస్తీనా పేరుఎత్తితే అరెస్టులు జరుగుతున్నాయని, కవితలు రాస్తే దేశ ద్రోహులుగా చూస్తున్నారని ఆరోపించారు. శాంతి చర్చల కోసం ఢిల్లీ వెళితే ఇద్దరూ విద్యార్థులను బట్టలు ఊడతీసి పోలీసులు కొట్టారని, బస్తర్‌లో అమాయకులైన ఆదివాసీలపై మారణకాండ జరుగుతున్నదని హరగోపాల్ ఆందోళన వ్యక్తం చేశారు. మానవీయ సమాజం నిర్మాణం కోసం నేటి యువత కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు మహేష్ వెల్పుల అధ్యక్షత వహించగా, ప్రముఖ కవి పుప్పాల శ్రీరామ్, రచయిత్రి లావణ్య, ప్రియాంక, అరుణ, పుస్తకం కవి చరణ్ పాల్గొన్నారు.




సాక్ష్యం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ జి.హరగోపాల



కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ హౌస్ అరెస్ట్

**మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 31 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తల్లి మీద కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా ఎంపి రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు తీవ్రంగా నిరసిస్తూ దిష్టి బొమ్మ దహనం చేసే కార్యక్రమానికి వెళ్తున్న సమయంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంఛార్జి,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిని ముందు జాగ్రత్తగా మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిహార్ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ,కాంగ్రెస్ నాయకులు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తల్లిని దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.

# ఉత్సాహంగా జిహెచ్ఎంసి "ఇండీ పప్పీ మేళా "

*** నిస్సహాయక వీధిశునకాలకు చేయూత**
*** అన్ని జోన్లలో నిర్వహిస్తాం**
*** కమిషనర్ ఆర్.వి.కర్ణన్**

**హైదరాబాద్, ఆగస్టు 31,ప్రభాతవార్త:** ప్రభాకరుని రాకతో ప్రజ్వలిస్తు లేలేత బంగారు కిరణాలు భూమాతను తాకుతున్న శుభోదయానా కాసు బ్రహ్మానందరెడ్డి పార్క్‌లో ఆదివారం ఎప్పటిలాగే పక్షుల కిలకిల రాగాలు, ప్రకృతి పరిమళాలతో పాటు, చిన్నచిన్న పాదాలతో, అమాయక చూపులతో దేశీ కుక్క పిల్లలు ఓ ప్రేమగల ఆత్మీయ ఇంటి కోసం ఎదురు చూస్తున్న సరికొత్త దృశ్యాలు ఆవిష్కృతం అయ్యాయి. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండి పప్పీ మేళా మానవతా భావనకు అద్దం పట్టిన వేడుకలో కనిపించగా ప్రజలను ఆలోచింపజేశాయి. "బి ఎ హీరో, అడాప్ట్, డోంట్ షాప్" అనే హృదయాన్ని హత్తుకునే నినాదంతో, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వి కర్ణన్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో కలిసి ఈ ఇండీ పప్పీ దత్తత మేళాను ప్రారంభించారు. దత్తత మేళాలో వాక్సినేషన్ పూర్తిచేసుకుని పూర్తి ఆరోగ్యంగా ప్రేమతో నిండిన 35 మంది దేశీ కుక్క పిల్లలను ప్రజల ముందు ప్రదర్శనకు జీహెచ్ఎంసీ వెటర్నరీ విభాగం ఉంచింది. అందులో 22 పప్పీలు ప్రేమతో కూడిన కుటుంబాల్లోకి అడుగుపెట్టాయి. ప్రతి దత్తత ఒక మౌన విప్లవం, ఒక ప్రేమపూరిత వాగ్దానం సూచికగా నిలిచింది. దత్తత అంటే కేవలం స్వీకరణ కాదు



దేశీకుక్కపిల్లలను అందజేస్తున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్, జోనల్ కమిషనర్ అనురాగ్‌జయంతి తదితరులు

ఆత్మీయత, బాధ్యత, ప్రేమతో కూడిన బంధం," అని కమిషనర్ ఆర్ వి కర్ణన్ పేర్కొన్నారు. షేక్‌పేట నివాసి చింతకుంట రాజుకు మొదటి పప్పీని స్వయంగా కమిషనర్ అందజేసి అభినందించారు. దేశీ కుక్కల ప్రత్యేకతలను, విశేషాలను కమిషనర్ ఆర్ వి కర్ణన్ వివరించారు. వీటి సహజ శక్తి, తెలివితేటలు, తక్కువ నిర్వహణ అవసరం, స్థానిక వాతావరణానికి సులభంగా అలవాటు పడతాయని చెప్పారు. వీధి కుక్కల సంఖ్యను తగ్గించడమే కాకుండా, వాటికి సురక్షితమైన జీవితాన్ని కల్పించడమే లక్ష్యంగా ఈ మేళాలను జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. దత్తత మేళాలను అన్ని జోనల్ సర్కిళ్లలో విడతలవారిగా నిర్వహించనున్నట్లు కమిష నర్ ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డిప్యూటీ కమిషనర్ వి.సమ్మయ్య, చీఫ్ వెటర్నరీఆఫీసర్ డా. అబ్దుల్ వకీల్, డిప్యూటీ డైరెక్టర్ డా. చక్రపాణిరెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ డా. వివేకానంద్, పిఆర్ఓ మామిండ్ల దశరథం, వెటర్నరీ అధికారులు, ఎనిమల్, డాగ్

### వీకెండ్ స్పెషల్ డ్రైవ్‌లో..

## పోలీసులకు చిక్కిన 319 మందుబాబులు

**హైదరాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** మద్యం తాగి రోడ్లపైకి రావద్దని పోలీసులు ఎంత హెచ్చరించినా మందుబాబుల్లో మార్పు రావడం లేదు. మద్యం మత్తులో ప్రమాదాలకు గురైతే తమతోపాటు సాటి వాహనదారులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. ఈ క్రమంలో మందుబాబులపై సైబరాబాద్ పోలీసులు కొరడా ఝుళిపించారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో శనివారం రాత్రి స్పెషల్ డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 319 మంది మందుబాబులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిలో 245 టూ వీలర్, 12 త్రి వీలర్, 58 ఫోర్ వీలర్ వాహనాలతో పాటు 4 భారీ వాహనాలు ఉన్నాయి. పట్టుబడ్డ వారిని న్యాయస్థానం ముందు హాజరుపరుస్తామని పోలీసులు వెల్లడించారు. మద్యం సేవించి పోలీసులకు పట్టుబడిన వారిలో ఎక్కువ శాతం 20 నుంచి 40 సంవత్సరాల వయస్సు వారు ఉన్నట్లు పేర్కొన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని.. డ్రంకన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వారికి జరిమానాతో పాటు పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశముందని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

## తాటిగడ్డ తండాలో అన్నదానం



**నందిగామ ఆగస్టు 31 ప్రభాతవార్త:** వినాయకుని నవరాత్రి వేడుకల్లో భాగంగా ఆదివారం నందిగామ మండలం తాటిగడ్డ తండాలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయ సన్నిధిలో తాండకు చెందిన జై భవాని యూత్ యువకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన ప్రభు నవపేట్ రాజశేఖర్ గౌడ్ కుటుంబ సభ్యులపై భగవంతుని ఆశీస్సులు ఉండాలని యూత్ సభ్యులు కోరుకున్నారు. వేడుకల్లో జటావత్ జాంప, తౌర్యా, నరేష్, బొజ్యా నాయక్, లక్ష్మణ్ నాయక్, హనుమంతు, శేషు, గణేష్ పరశురాం, వినోద్, ఈశ్వర్, కారోబార్ శ్రీనివాస్, నరేష్, వాసు, రాహుల్, వవన్ నంత్ శ్రీ సేవాలాల్ యూత్ సభ్యులు, తాండ వాసులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రికి సన్మానం



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 31, ప్రభాతవార్త;** సాందీపని గురుకులం అవరణలో హస్టల్ భవనం ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర విద్యాశాఖ మంత్రివర్యులు ధర్మేంద్ర ప్రధాన్‌ని ఆదివారం నాడు ఏకలవ్య ఫౌండేషన్ ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఏకలవ్య ఫౌండేషన్ వారి తరుపున ఆర్‌బిఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి సన్మానించారు.

## ఎదులాబాద్ చెరువులో వినాయక నిమజ్జనం

**ఘట్‌కేసర్, ఆగష్టు 31, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో వినాయక నిమజ్జన కార్యక్రమం కొనసాగుతున్నది. గత కొన్ని రోజులుగా నిత్య పూజలు చేసిన భక్తులు లంబోధరునికి నిర్వహకులు ఘనంగా వీడ్కోలు పలుకుతున్నారు. ఘట్‌కేసర్ సమక్షంలో సిబ్బంది క్రేన్ సహాయంతో విగ్రహాలను చెరువులో వదిలిపెడుతున్నారు. బ్యాండ్ మేళాలు, యువకుల నృత్యాలు, కేరింతలు, జైబోలో గణేశ్ మహరాజ్‌కి జై, గణపతిబొప్ప మౌర్య అనే నినాదాల మధ్య వాహనాలలో గణపతి విగ్రహాలను ఊరేగింపుగా ఇక్కడికి తరలిస్తున్నారు. విగ్రహాల వెంట యువకులు, చిన్నపిల్లలు, మహిళలు ఉత్సాహంగా వచ్చి నిమజ్జనంలో పాల్గొంటున్నారు. ఊరేగింపు అనంతరం ఎదులాబాద్ లక్ష్మినారాయణ చెరువు (మినిట్యాంక్‌బండ్)లో విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నారు. ఉప్పల్, నాగోల్, రామంతాపూర్, అంబర్‌పేట్, హబ్సీగూడ, నాగారం, చిల్కానగర్, బోడుప్పల్, పీర్జాదిగూడ, అన్నోజీగూడ, నారపల్లిల నుంచి వినాయక విగ్రహాలను ఎదులాబాద్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ బాలస్వామి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు మధ్య నిమజ్జనం జరుగుతుంది. వర్షాలకు చెరువు పూర్తిగా నిండి అలుగు పారుతుండటంతో మత్తడి వద్ద కట్టెలు, జాలి ఏర్పాటు చేశారు. చెరువు వద్ద తగిన భద్రతా చర్యలు తీసుకుంటున్నారు. ఘట్‌కేసర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో చెరువు కట్ట మీదకు వాహనాలను అనుమతించకుండా బయటనే పార్కింగ్ చేయిస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది ద్వారానే విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేయిస్తున్నారు.

## ఘట్‌కేసర్ రెడ్డి సంఘం అధ్యక్షులుగా వెంకట్‌రెడ్డి

**ఘట్‌కేసర్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా చందుపట్ల వెంకట్‌రెడ్డి ఎన్నిక అయ్యారు. ఆదివారం రెడ్డి భవనంలో సంఘం ఎన్నికలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించారు. ఎన్నికల అధికారి కొమ్మిడి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో మొత్తం 344 మంది ఓటర్లకు గాను 290 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ అనంతరం ఓట్లు చెల్లింపు చేపట్టి ఫలితాలను వెల్లడించారు. అధ్యక్ష పదవికి మాజీ కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కందకట్ల మాధవరెడ్డిలు పోటీపడ్డారు. వెంకట్‌రెడ్డికి 186 ఓట్లు రాగా మాధవరెడ్డికి 104 ఓట్లు పడటంతో 82 ఓట్ల మెజారిటీతో వెంకట్‌రెడ్డి గెలుపొందినట్లు ఎన్నికల అధికారి రాఘవరెడ్డి ప్రకటించారు. 6 రౌండ్లలో ఓట్ల కౌంటింగ్ చేయగా అన్ని రౌండ్లలో కూడా వెంకట్‌రెడ్డి, ప్రత్యర్థి మాధవరెడ్డిపై ఆధిక్యత సాధించారు. ఈసందర్భంగా అధ్యక్షులుగా ఎన్నికైన వెంకట్‌రెడ్డిని సంఘం సభ్యులుశాలువాతోసన్మానించి అభినందించారు. రెడ్డిసంఘం ఉపాధ్యక్షులుగా పలుగుల శ్రీకాంత్‌రెడ్డి, సుడి శ్రీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగాకొమ్మిడి శివప్రదీప్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా కంభం లక్ష్మారెడ్డి, కార్యవర్గసభ్యులుగా బీరెడ్డి రవీందర్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పారిశుద్ధ్య కార్మికుల మండల కమిటీ ఎన్నిక

**తలకొండవల్లి ఆగస్టు 31,, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలంలో నూతనంగా పారిశుద్ధ కార్మికుల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికలు చేశారు. మండల కమిటీ అధ్యక్షురాలుగా బేగరి యాదమ్మ, ప్రధాన కార్యదర్శిగా బుర్ర జంగయ్యను ఎన్నుకోవడం జరిగిందని సిబిటియు జిల్లా నాయకులు పిప్పళ్ళ శివశంకర్ తెలిపారు. శనివారం నాడు మండలంలోని పారిశుద్ధ కార్మికులందరికీ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించాం. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. అధ్యక్షులుగా బేగారి యాదమ్మ ప్రధాన కార్యదర్శిగా బుర్ర జంగయ్య సహాయ కార్యదర్శిగా రవనీయుల ఉపాధ్యక్షులు చే న్నయ్య, జంగయ్య కోశాధికారిగా నరసింహు తోపాటు 18 మంది కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిబిటియు నాయకులు గుమ్మడి కురుమయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం నెల 26,000 అమలు చేయాలని మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని పెండింగ్ వేతనాలు నెల నెల చెల్లించాలని కార్మికులకున్న సమస్యలపై భవిష్యత్తులో పోరాడుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం పలు డిమాండ్లతో ఉన్న వినతిపత్రాన్ని ఎంపీడీవో శ్రీకాంత్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబిటియు జిల్లా నాయకులు పిప్పల శివశంకర్, డివిజన్ కమిటీ నాయకులు గుమ్మడి కురుమయ్య, రాములు లాలయ్య నవీన లక్ష్మమ్మ అలివేల జంగయ్య సౌందర్య చెన్నమ్మ పాండు లలితమ్మ నరసమ్మ పరమేష్ వెంకటయ్య తదితరులు.

## దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు

**తలకొండపల్లి ఆగస్టు 31, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో ఆదివారం నాడు బిజెపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను తలకొండపల్లి మండలం కేంద్రంలో దహనం చేశారు. రాహుల్ గాంధీ నరేంద్ర మోడీ మాతృమూర్తి పై చేసిన అనుచిత వాక్యాలకు నిరసనగా బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసినట్లు బిజెపి మండల అధ్యక్షులు తిరుమని రవి గౌడ తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అనుచిత వాక్యాలకు నిరసనగానే ఆయన దిష్టిబొమ్మను దహనం చేశామని 100సంవత్సరాల కాంగ్రెస్ పార్టీని చెప్పుకుంటున్న వారు మహిళల పట్ల ఈ విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. బీహార్ పర్యటనలో రాహుల్ గాంధీ నరేంద్ర మోడీ మాతృమూర్తి పై అనుచిత వ్యాఖ్యలు చేశారని వాటిని పూర్తిగా ఖండిస్తున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం బస్టాండ్ సమీపంలో రాహుల్ గాంధీ చిత్రపటానికి నిప్పు అంటించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన బిజెపి మండలాధ్యక్షుడు తిరుమని రవి గౌడ్ సీనియర్ నాయకులు పాండు ప్రసాద్ , చంద్రధన మాజీ సర్పంచ్ కుమార్ నీలకంత పాండు రాజు ఇమిడి మహేష్ శ్రీకాంత్ పద్మానిల్ బాలకృష్ణ హర్యానాయక్ శ్రీశైలం యాదవ్ ఇతరులున్నారు

# గణపయ్యకు ఘనంగా వీడ్కోలు..



శోభాయమానంగా గణనాథుల శోభయాత్ర



తాండూరు, ఆగస్టు 31, ప్రభాతవార్త : ఐదు రోజులపాటు పూజలందుకున్న గణనాథులకు తాండూరులో ఘనంగా వీడ్కోలు పలికారు. గణపయ్యా.. సెలవిక అంటూ ఆదివారం ఘనంగా నిమజ్జనం చేశారు. విగ్రహాల ఊరేగింపు శోభాయమానంగా ప్రారంభమైంది. మధ్యాహ్నం నుంచే చిన్న చిన్న విగ్రహాలను ట్రాక్టర్లు, ఆటోలు, కార్లు తదితర వాహనాలలో ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. విగ్రహాలను పలు వాహనాల్లో తరలిస్తూ వాటి ముందు యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. యోగ్‌చాప్, చిరుతల భజన, సన్నాయి వాయిద్యాలు, డప్పు వాయిద్యాల మద్య ఊరేగింపు కోలాహలంగా సాగింది. పట్టణంలోని భద్రేశ్వర చౌక్ దగ్గర వినాయక విగ్రహాలకు హిందూ ఉత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చీఫ్ విఫ్ పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి గణనాథులకు స్వాగతం పలికారు. హిందూ ఉత్సవ కేంద్ర సమితి గౌరవాధ్యక్షులు రాజుగౌడ్, ఉత్సవ సమితి అధ్యక్షురాలు, తాండూరు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, మాజీ డిసిసిబి చైర్మన్ లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు కరణం పురుషోత్తంరావు, డాక్టర్ సంపత్‌కుమార్, ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, నాయకులు, ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. తాండూరులోని నలు మూలల నుంచి వినాయకులను నిమజ్జనం చేసేందుకు శోభయాత్రగా తరలించారు. గంజ్ నుంచి మర్రిచెట్టు కూడలి, గాంధీచౌక్ మీదుగా భద్రేశ్వర చౌక్ దగ్గరకు చేరుకున్న వినాయక విగ్రహాలకు హిందూ ఉత్సవకేంద్రసమితి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. శోభయాత్రను తిలకించేందుకు వివిధ ప్రాంతాలనుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.

**భారీ పోలీసు బందోబస్తు**

నిమజ్జనంసందర్భంగాఎలాంటిఅవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పి నారాయణరెడ్డి పర్యవేక్షణలో సుమారు 300మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ స్థాయిలో బందోబస్తు నిర్వహించారు. 4మంది డిఎస్పీలు, 10మంది సిఐలు, 25మంది ఎస్ఐలు, మిగతా హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, మహిళా పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు. అదేవిదంగా నిమజ్జన మార్గాలలో అడుగడుగునా సిసి కెమరాలతో గట్టి నిఘాను ఏర్పాటు చేశారు. ప్రతి వినాయకుని దగ్గర మఫ్టీలో పోలీసులు వీడియో కెమరాలతో చిత్రీకరించారు. తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి, పట్టణ, రూరల్ సిఐలు సంతోష్‌కుమార్, నగేష్‌లతో పాటు స్పెషల్ బ్రాంచ్, ఇంటలిజెన్స్ పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఉత్సవాలలో ఎలాంటి గోడవలు, తారతమ్యాలు లేకుండా శాంతియుతంగా వేడుకలు జరుపుకునేలా గట్టి బందోబస్తు చేపట్టారు.

**-పెద్దముల్‌లో..**

**పెద్దేముల్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** ఐదు రోజుల పాటు పూజలందుకున్న గణనాథులు ఆదివారం గంగమ్మ ఒడికి బయలుదేరారు. పెద్దేముల్ మండలంలోని ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన గణనాథులు నిమజ్జనానికి సిద్దమయ్యారు. సకల విఘ్నాలకు అధిపతి అయిన విఘ్నేశ్వరులను చూడటానికి భక్తులు బారులుతీరారు. భగవన్నామ సంకీర్తనలు, భజనలు, కోలాటాలతో అంగరంగ వైభవంగా ఆ దేవదేవుడికి పూజలు చేస్తు బయలుదేరారు. ఆయా గ్రామాలలో నిర్వహించినలడ్డు వేలంపాటలో పోటాపోటిగా పాల్గొన్నారు. వినాయకుల మంటపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లపాపలు, పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటు ఉత్సవాలను జరుపుకున్నారు. గణనాథులు వివిధ రూపాలలో దర్శనమిస్తు అందరిని ఆకట్టుకున్నారు. వినాయకుల మంటపాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయడంతో ఐదు రోజుల పాటుగ్రామాలలో పండుగ వాతవరణం నెలకొంది.

## రాఘవేంద్ర హోటల్‌లో ఎంగిలి ఆకుల్లో భోజనం

**కనుమరుగైన ఫుడ్‌సేఫ్టీ అధికారులు,**



మొయినాబాద్, అగస్టు 31, ప్రభాతవార్త : బీజాపూర్ రహదారి చుట్టుపక్కల ఉన్న రెస్టారెంట్‌లలో తింటే అంతే సంగతి, హైద్రాబాద్ నుండి మొయినాబాద్ ప్రాంతం దాటే వరకు ఏ రెస్టారెంట్‌లలో ఆకలి వేస్తుందని తినడానికి వెలితే, జిల్ల పురుగులు, ఎలాంటి భయంల లేకుండా, వంట కాలను ఇష్టానుసారంగా చేసి పెడుతున్నారు, ఏ హోటల్ యాజమాన్యాల పై ఏనాడు ఫుడ్‌సేఫ్టీ అధికారులు వచ్చిందిలేదు, వారి హోటల్లను సందర్శించింది లేదు, మామ్ములు అందగానే హోట్ మోహం చూడకుండా ఫుడ్‌సేఫ్టీ అధికారులు వెళ్తుండడం వారికి ఆనవాయితిలా మారింది, ఆదివారం మొయినాబాద్ కు చెందిన ఓ వ్యక్తి ఆకలి వేస్తుందని, బిర్యానిలు వద్దని, ఇంటి భోజనంలా ఉంటుందని ఆయన అప్ప జంక్షన్ దెగ్గర బీజాపూర్ రహదారి పక్కల గురురాఘవేంద్ర హోటల్‌కు వెల్లి మీల్స్ ఆర్డర్ చేశారు, పేరుకు భయటి నుండి రంగు, రంగులు అద్దాలతో ఆకర్షణీయంగా కనిపిస్తు అందరిని ఆహ్వానిస్తుంది, మంచి ఇంటి భోజనం చేద్దామని గురురాఘవేంద్ర రెస్టారెంట్‌కు వెల్లి ఆర్డర్ ఇవ్వగా వారు ముందుగానే వేరేవాళ్ళు తిని వెల్లిన అరటకూలోనే వాటిని శుభ్రం చేసి వాటిని ఆరబెట్టి తిరిగి ఆదే అరటాకుల్లో భోజనం తీసుకొచ్చారు, భోజనం చేయడానికి వచ్చిన వ్యక్తి ప్రశ్నించగా, అదేం లేదని, అది ఫ్రెష్ ఆకూ అంటు దాబాయించి మాట్లాడుతూ యాజమాన్యం ప్రవర్తన చూసి కంగుతిన్నారు, ఫుడ్‌సేఫ్టీ అధికారులకు పిర్యాదుచేస్తాం అంటే నచ్చింది చేసుకో అన్నట్లు వారి ప్రవర్తన ఉన్నట్లు తెలిపారు, అప్పాజంక్షన్ నుండి మొయినాబాద్ పరిధి దాటేంత వరకు ఉన్నటువంటి రెస్టారెంట్‌లల్లో ఏ ఒక్కరు, నిభందనలు పాటించకుండా, నిర్లక్ష్యం వహిస్తుంటే, గత వారం రోజుల క్రితం అగస్టు 22.శుక్రవారం 2025 నాడు అజీజ్‌నగర్ చౌరస్తాలో ఉన్న రెడ్‌బకెట్ బిర్యాని రెస్టారెంట్‌లో స్ధానికులు కొంత మంది తినడానికి వెలితే, బిర్యానిలో జిల్లపురుగు వచ్చింది, వారు హోటల్ నిర్వాహకులకు చెపితే, మీరే ఇంటి నుండి తీసుకోచ్చి బిర్యానిలో వేసారంటు వారి పైకి మాటాల దాడితో దిగారు, వారు వెంటనే 100 కు డయల్‌చేస్తే స్ధానిక పోలీసులు రావడంతో యాజమాన్యం తగ్గి వారికి స్వారి చేబుతూ, ఇదే మెదటిసారి వచ్చిందని, క్షమించాలని కోరారు, వేల రూపాయలు పెట్టి హోటల్ నిర్వాహకుల నిర్లక్ష్యంతో కల్తీ, పురుగుల తిండి తిని అనార్యోగం కొని తెచ్చుకుంటున్నారు, హోటల్ యాజమాన్యలపై ఇప్పటి వరకు రంగారెడ్డి జిల్లా ఫుడ్‌సెఫ్టీ అధికారులు హోటళ్ల వద్ద మామ్ములకు మరిగి చర్యలు తీసుకోవడంలేదని, లేదంటే ఏ నాడు వచ్చి హోటళ్లను సందర్శించిన దాఖాలలు లేవని, హోటళ్ల నిర్వహణల కంటే ముందుగా ఫుడ్‌సేఫ్టీ అధికారుల పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఇష్టానుసారంగా హోటళ్లకు అనుమతులు ఏవరిస్తున్నారని, వేలకు వేలు డబ్బులు తీసుకుంటు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని వాపోతున్నారు, గురురాఘవేంద్ర లాంటి హోటళ్లలో టిఫిన్స్ కోసం ఎప్పుడు చేసిన చెక్నిలను, తిరిగి ప్రతి రోజు, ఒక్కసారి తయారుచేసి, రోజులకు రోజులు పెడుతున్నారని, వాటిల్లోతింటిపులిసిపోయిన చక్నిలు దర్శన మిస్తున్నా, దిక్కులేని పరిస్దితుల్లో తింటున్నామని స్ధానికులు వాపోతున్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**ధారూరు, ఆగష్టు 31, ప్రభాతవార్త:** పేదలకు ఆరోగ్య సంజీవనిగా సిఎం సహాయనిధి ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మన్సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు, రూ.8,69,000/- గల చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రాములు, ఎస్టీ సెల్ అధ్యక్షులు హరిచంద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు గఫార్, లాల్ మహ్మద్, అమర్ పటేల్, బుజ్జయ్య గౌడ్, ము న్నారు సోమరం మాజీ ఎంపిటిసి రవి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అశోక్ ముదిరాజ్, జాకీర్, పాండు నాయక్, వెంకటేశం, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం



**ధారూరు, ఆగష్టు 31, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాన్సింగ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోనిప్రధాన రహదారిపై మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ యూరియా కోసం నిర్వహించిన ధర్నా ను ఖండిస్తూ, శనివారం ధారూర్ మండల కేంద్రంలోని మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాజీఎమ్మెల్యేమెతుకు ఆనంద్‌చిల్లరరాజకీయాలు మా నుకోవాలని హెచ్చరించారు. యూరియా ను కేంద్ర ప్రభుత్వం సరఫరా చేస్తుందని అందులో రాష్ట్ర ప్రభుత్వం ఏం తప్పు ఉందని అన్నారు. ఫర్టిలైజర్‌ను ఎవరు సరఫరా చేస్తారో తెలియనిదే ఎమ్మెల్యే అయ్యారని మండిపడ్డారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ధారూర్ మండలంలోని ఎంపీపీ, జడ్పిటిసిస్థానాలు కచ్చితంగా కైవసం చేసుకుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రాములు, ఎస్టీ సెల్ అధ్యక్షులు హరిచంద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు గఫార్, లాల్ మహ్మద్, అమర్ పటేల్, బుజ్జయ్య గౌడ్, ము న్నూరు సోమరం మాజీ ఎంపిటిసి రవి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అశోక్ ముదిరాజ్, జాకీర్, పాండు నాయక్, వెంకటేశం, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

**-వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి 2 కోట్లు నిధులు..**

ధారూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ కి రెండు కోట్లు నిధులు మంజూరయ్యాయని మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్కెట్ అభివృద్ధి కోసం రెండు కోట్లనిధుల ఎతెలంగాణరాష్ట్రశాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్‌చొరవతో మంజూరయ్యాయని అన్నారు. మార్కెట్లోని కాంపౌండ్ వాల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, మినీ షెడ్, మినరల్ వాటర్ ప్లాంట్, టాయిలెట్స్, అభివృద్ధి కోసం ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి జరుగుతుందని, గత పాలకులు ఎవరు కూడా వ్యవసాయ మార్కెట్ కమిటీపై దృష్టి చారించలేదన్నారు.

# పాఠశాలలకు సుంకిరెడ్డి ఉదార విరాళం

## అభివృద్ధికి 3లక్షల ఆర్థిక సాయం

**తలకొండపల్లి ఆగస్టు 31, ప్రభాతవార్త:** ప్రస్తుతం సమాజం ఆధ్యాత్మిక వైపు నడుచుకోవాలని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని టాస్క్ సీఈవో, ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శనివారం నాడు తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో గల శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, తన వంతుగా చెన్నకేశవ స్వామి దేవాలయంలో వేద పాఠశాల అభివృద్ధి కోసం మూడు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. దేవుని ఆశీస్సులతో ఒకరు సుఖశాంతులతో ఉండాలని, ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణలో భాగంగా ప్రస్తుత సమాజానికి వేద పాఠశాలలను ఎంతో అవసరమని ఆయన అన్నారు. శ్రీలక్ష్మి ్మ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి మొక్కుకున్నారు. అనంతరం గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని సందర్శించి ఆలయ నిర్మాణ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు దేవాలయ ఫౌండర్ వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ దేవాలయాలు వాటి పునర్నిర్మాణం కోసం కల్వకుర్తి నియోజకవర్గంలో ఎన్నో గ్రామాలకు ఆర్థిక సాయం అందజేసిన సుంకిరెడ్డి



రాఘవేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుత సమాజం పట్టించుకోని సమయంలో రాఘవేంద్ర రెడ్డి ముందుకు రావడం అభినందనీయమని ఆయన కొనియాడారు. పోచయ్య కృష్ణయ్య నరసింహ మల్లయ్య వెంకటయ్య యాదయ్య జంగయ్య కృష్ణయ్య అశోక్ శీను సిద్దు మల్లయ్య శ్రీనివాస్ బాలయ్య చంద్రయ్య నవీన్ రాజు లక్ష్మయ్య పోచయ్య కృష్ణయ్య నరసింహ మల్లయ్య వెంకటయ్య యాదయ్య జంగయ్య కృష్ణయ్య అశోక్ శీను సిద్దు మల్లయ్య శ్రీనివాస్ బాలయ్య చంద్రయ్య నవీన్ రాజు లక్ష

## విద్యుత్ సమస్య పరిష్కారం



**జిల్లేడుచౌదరిగూడెం, అగస్టు, 31, ప్రభాతవార్త:** జిల్లెడుచౌదరిగూడ మండలంలోని ముష్టిపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో గల పెద్దమ్మగడ్డ తాండాలో గత కొన్ని సంవత్సరాల నుంచి ఉన్న విద్యుత్ సమస్యను అధికారులు పరిష్కారించారు. తాండాలో ఉన్న విద్యుత్ వైర్లు ప్రమాదకరంగ ఉండడం వల్లన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోన్నారు. ఈ విషయమై స్థానికులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెల్లారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తాండాలో సమస్యను పరిష్కరించినట్లు తాండా వాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రపల్లి రాజుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాకలి శేఖర్, వెంకటేష్, అంజి, శ్రీను, రాజు, నర్స్యానాయక్, రాములు తదితరులు ఉన్నారు.

## అస్మత్ పాషాను పరామర్శించిన భీమ్ భరత్

**షాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో గాయపడి నగరంలోని జర్మన్టెన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అస్మత్ పాషాను పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేనా భీమ్ భారత్, నాయకులు రవీందర్ రెడ్డి, చెల్లా మాధవరెడ్డి లు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు అస్మత్ పాషా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ ఎప్పుడూ నీకు అండగా ఉంటుందని, దిగులు పడాల్సిన అవసరం లేదన్నారు. త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి రావాలని కోరారు. ఫోటో 02కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అస్మత్ పాషాను పరామర్శిస్తున్న భీమ్ భారత్, రవీందర్ రెడ్డి, తదితరులు.

## ఘనంగా వినాయక నిమజ్జనం



**షాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** వినాయకతి నవరాత్రులలో భాగంగా షాబాద్ మండల పరిధిలోని మదూర్ గ్రామ శివారులో గల గణనాథునికి వానుదేవ రియల్టర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సునీతప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం భజన, కోలాటాల నడుమ గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమం: లో మద్దూర్, హైతాబాద్, సోలిపేట్ గ్రామస్థులు శివాజీ, మహేందర్, విజయ్, శ్రీనివాస్, శివప్ప, సత్యనారాయణపాల్గొన్నారు.

## ముద్దెంగూడెంలోబోరు డ్రిల్లింగ్

**షాబాద్, ఆగస్టు 31, ప్రభాతవార్త:** షాబాద్ మండలంలోని ముద్దెంగూడెం గ్రామంలో ప్రజల దాహతిని తీర్చేందుకు నూతన బోరును వేయించారు ఈ సందర్భంగా బోరు డ్రిల్లింగ్ పనులను రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలిగంటి మధుసూదన్ రెడ్డి ఆదివారం ప్రారంభించి మాట్లాడారు ప్రజల దాహార్తిని తీర్చేందుకు బోరు డ్రిల్లింగ్ చేయించడం శుభ పరిణామన్నారు. నీటిని పొదుపుగా వాడుకొని భవిష్యత్ తరాలకు అందజేయాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, గుడిమల్కాపూర్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ముద్దెంగూడెం మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్, గ్రామ అధ్యక్షులు ఒగ్గు మల్లేష్, ఉపాధ్యక్షులు కూర కుమార్, యండి అక్బర్ పాషా, కాంగ్రెస్ పార్టీ సలహాదారులు రావులపల్లి చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నారామోని రవి, మాల మహేందర్, నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## వివేకానంద యూత్ గణపతి వద్ద అన్నప్రసాద వితరణ

**ఘట్‌కేసర్, ఆగష్టు 31, ప్రభాతవార్త:** గణేశ్ నవరాత్రి ఉత్సవాలతో ప్రజలలో ఆధ్యాత్మికత, ఐక్యతభావం పెంపొందుతుందని మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్‌లు పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీ కమ్యూనిటిహాలు ఆవరణలో స్వామివివేకానంద యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపం ఆవరణలో ఆదివారం జనచైతన్యసేవాసమితి వ్యవస్థాపకులు-మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. ఈసందర్భంగా గణనాథునికి మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు యాదగిరియాదవ్, బద్దం గోపాల్‌రెడ్డి, యూత్ సభ్యులు పూజలు చేసి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పరసర కాలనీల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమంలలో మాజీ కౌన్సిలర్లు బర్ల శశికళ, బేతాల నర్సింగ్‌రావు, కడుపొల్ల మల్లేశ్, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, రాంమోహన్, కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, నాయకులు ముళ్లి జంగయ్యయాదవ్, అబ్బసాని రాజేశ్‌కుమార్, దంతూరి గోపాల్‌గౌడ్, అంకం రాజేశ్వర్‌రావు, సార శ్రీనివాస్‌గౌడ్, దంతాల అనిల్‌కుమార్, శివరాత్రి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానంతో పాటు నైతిక విలువలు అవసరం

**ఘట్‌కేసర్, ఆగష్టు 31, ప్రభాతవార్త:** విద్యార్థులు విద్య, నైతికత నాయకత్వ లక్షణాలతో తమ సామర్థ్యాలను గుర్తించి ప్రపంచస్థాయిలో మార్గదర్శకులుగా ఎదగాలని హైదరాబాద్ జెఎన్‌టియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లోని కొమ్మూరిప్రతాపరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలోజరిగిన బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఒరియెంటేషన్ డే-సమారంభ్ 2025 కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు 4 సంవత్సరాల పాటు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన సూచించారు. మాజీ ఎమ్మెల్యే-కళాశాల చైర్మన్ కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన నాణ్యమైన విధ్యాబోధన అత్యాధునిక సౌకర్యాలతో అందిస్తున్నామని తెలిపారు. క్యాప్‌జెమిని డైరక్టర్ రాధికా గజేంద్ర మాట్లాడుతూ తమ అనుభవాలను పంచుకొని పరిశ్రమలో సమర్థులుగా ఎలా తయారవ్వాలో వివరించారు. చైర్మన్ ముఖ్యఅతిథి, గౌరవ అతిధులును శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. బిఈ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఒరియెంటేషన్-ప్రారంభ్ 2025 కార్యక్రమం నిర్వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ సురేశ్‌కుమార్‌లోఖండే, ప్రొఫెసర్ ఎం.వెంకట్‌దాస్, మోటివేషనల్ స్పీకర్-రచయిత కొర్టెవ అగ్రిసైన్స్ హెచ్ఆర్ లీడర్ డాక్టర్ విశ్వనంద్ పట్టార్‌లు హాజరై ప్రసంగించారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నైతిక విలువలు, కృషి, ఆత్మవిశ్వాసం భవిష్యత్తు విజయానికి కీలకమని వారు ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. కొత్తగా చేరిన విద్యార్థులకు కళాశాలలో అందుబాటులో ఉన్న విద్యాసదుపాయాలు, క్లబ్ కార్యకలాపాలు, భవిష్యత్తు అవకాశాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులు, విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకోగా క్యాంపస్ టూర్‌తో విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం, ప్రేరణతో కార్యక్రమం ముగిసింది. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, గవర్నింగ్ బాడి మెంబర్ డాక్టర్ జివికె.రెడ్డి, డైరక్టర్ డాక్టర్ బి.సుధీర్‌ప్రేమ్‌కుమార్, స్ట్రాటజీ డైరక్టర్ కొమ్మూరి దివ్యశ్రీ, ప్రిన్సిపాళ్లు డాక్టర్ శ్రీనాథ్ కశ్యప్, డాక్టర్ కె.శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులువేములమహేశ్‌గౌడ్, ఏ.ఓజి.నాగరాజు, పలు విభాగా ధిపతులు , అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.